# యెంకటేశా ఓ యెంకటేశా!

చిత్తూరు మండలంలోని స్త్రీలు యెంకటేశుని మీద ఈ జానపద పాట పాడతారు అని తెలియవచ్చింది. కానీ చివరి పాదం అసంపూర్తిగా ఉంది, ఎవరికి అయినా తెలిస్తే సరిదిద్దమని విన్నపము.

యెంకటేశా ఓ యెంకటేశా! ఏడుకొండాలొయ్యెంకటేశా!
ఏడుకొండాలొయ్యెంకటేశా! ఎగువ తిర్పతి గోయిందరాజా
యెంకటేశా ఓ యెంకటేశా! ఏడుకొండాలొయ్యెంకటేశా!

పొద్దు పొద్దున లేచీనాడో - పొద్దున్నే లేచీనాడో
పొద్దున్నే లేచీనాడో - పనస పుల్లాలించీనాడో
పనస పుల్లాలించీనాడో - పలుగారా రుద్దీనాడో
యెంకటేశా ఓ యెంకటేశా! ఏడుకొండాలొయ్యెంకటేశా!

పలుగారా రుద్దీనాడో - కోనేటికి యెల్లీనాడో
కోనేటికి యెల్లినాడో - తానం బోనం జేసీనాడా
తానం బోనం జేసీనాడో - సందె జపమే జేసీనాడో
యెంకటేశా ఓ యెంకటేశా! ఏడుకొండాలొయ్యెంకటేశా!

సందె జపమే జేసీనాడో - నామ నీమా మాడీనాడో
............
యెంకటేశా ఓ యెంకటేశా! ఏడుకొండాలొయ్యెంకటేశా!



PDF created with pdfFactory trial version www.pdffactory.com

Keywords: yenkaTESa, yenkaTESaa, EDu konDala venkaTESA, sande japam, eguva tirupati, chittooru jillaa jAnapada sAhityam, chittoor jillA jAnapada pATalu





PDF created with pdfFactory trial version www.pdffactory.com